

# క్లెవర్ గర్ల్

వెల్చేరు చంద్రశేఖర్



"నీకో మంచి కథ చెప్తాను కూర్చో" అన్నాడు చలపతి.

"ఎందుకు" అన్నాను.

"ఆంధ్రజ్యోతి'కి రాసుకోవచ్చు"

"నువ్వే రాయి" అన్నాను విసుగ్గా.

"నాకు చెప్పడమేకాని రాయడం రాదు"

"అయితే చెప్పు"

"మొన్న వైజాగ్ వెళ్ళానా"...

"శ్యామల దగ్గరకేనా?"

"ఆ! అదే ఇంజనీరు బావగారింటికి.నే వెళ్ళేసరికి ఏదో తేడా జరిగినట్టుంది బావగారు యమ సీరి యస్సుగా ఉన్నారు.

శ్యామల పడుకుంది.

నన్ను చూడగానే "రండి-రండి" అని ఆహ్వానించారు. శ్యామల్ని లేపారు. శ్యామల బద్ధకంగా లేచి కాఫీ పెట్టడానికి వంటింట్లోకి వెళ్ళిపోయింది. నేను వంటింట్లోకి వెళ్ళి "అదేమిటే బావగారు అంత చికాకుగా ఉన్నారు? ఏం జరిగింది?" అని అడిగాను.

అది సమాధానం చెప్పలేదు కాని, బావగారు మాత్రం పరిగెట్టుకు వచ్చేసారు.

"చూడండి-దోభీ బట్టలు తీసుకు వచ్చాడు. ఎన్ని తీసుకు వెళ్ళాడో, ఎన్ని తెచ్చాడో పద్దు ఉండద్దు! అబ్బె! ఇది పద్దు వేసింది గాని, 'దాన్ని ఆ గుంటముండ (బావగారి కూతురు) తీసి పారేసిందేమో!' అంటూ

## రడ్‌యార్డ్ కిప్లింగ్ వ్యాఖ్యపై వచ్చిన కథలు

| | |
|---|---|
| శ్రీ బీయార్ | చిదంబర రహస్యం! |
| శ్రీ ఆర్.వి.రమణప్రసాద్ | 'వల' |
| శ్రీ విరించి | 'అకారణం' |
| శ్రీమతి ఎం.విద్యుల్లత | 'ఓహ్హో! నా పెళ్ళామా |
| శ్రీమతి భాగవతుల లలిత శర్మ | '(అ) సావేరి' |
| శ్రీ వెల్చేరు చంద్ర శేఖర్ | 'క్లైవర్ గర్ల్' |
| శ్రీమతి కొవ్వలి నాగేశ్వరి | 'ఆకూ-వక్క' |
| శ్రీమతి నెల్లూరి పార్వతీదేవి | 'ఇల్లుపట్టిన శని' |
| శ్రీ ఎన్. జగన్ మాధవరావు | 'తెలివైన అర్ధాంగి' |

ఈమొత్తంతొమ్మిదికథలలో ఏది ఉత్తమమైనది నిర్ణయించే బాధ్యత పాఠకులదే. ఈ కథలను 17-1-86 సంచిక నుంచి ప్రచురిస్తున్నాము

పాఠకులు కూపన్‌లో నాకు నచ్చిన కథ 'పేరును వ్రాసి పంపితే ఎక్కువ ఓట్లు వచ్చిన రెండు కథలకు 'కవిసమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ గారి రచనలు ఇప్పటి వరకూ లభ్యమైనవి చెరి ఒక సెట్ బహూకరిస్తాము. పాఠకులు 9 కథలను వరుసగా చదవాలి. 9 వ కథ ప్రకటించిన వారం రోజుల వరకు పాఠకులు తమ ఓట్లను పోస్ట్ కార్డుల ద్వారా కూడా తెలియపరచ వచ్చును.

—ఎడిటర్

### నాకు నచ్చిన కథ కూపన్

కథ పేరు ----------------------------

పంపిన వారి పేరు ----------------------

చిరునామా ----------------------------

------------------------------------

(సంతకం)

చి, అదీ అలాంటిదేలెండి" అన్నారు.

"మరి దోభీ బట్టలు సరిగ్గా తెచ్చాడా?"

"అదే చూస్తున్నాను"

"మరి పద్దు లేదు కదండీ?"

"అందుకే, నాకు ఉన్న బట్టలెన్నో లిస్టు తయారు చేసాను. గుంటముండకి ఎన్ని బట్టలున్నాయో లిస్టు తయారు చేసాను. అందులోంచి ఇంట్లో ఉన్న బట్టలు తీసేసి, మిగతావి వాడు తెచ్చాడో లేదో చూసాను."

"సరిపోయాయా?" అన్నాను ఆశ్చర్యంగా. బావ గారి తెలివితేటలకి ముచ్చటేసింది.

"ఆ! సరిపోయాయి. ఇంత కష్టపడ్డ తరువాత సరిపోక ఏం చేస్తాయి. పద్దు జాగ్రత్తగా దాస్తే ఈ గొడవలన్నీ తప్పునుకదా!" అన్నారు ఆయన నీరసంగా.

"నిజమే. శ్యామల పద్దు జాగ్రత్తగా దాచవలసింది. ఆయనగాబట్టి అంత కష్ట పడ్డారు. నేనయితే వాడు తెచ్చినవాటితో సరిపెట్టుకొనేవాడ్ని." అన్నాడు చలపతి.

"మా బావగారి ఎనాలిసిస్ బావుందోయ్" అన్నాను చిన్నగా నవ్వుతూ. "హౌ సిల్లీ షి ఈజ్?" అందామనుకున్నాను. కాని ఎంతయినా చెల్లెలు కదా! బాధ పడతాడేమో అని అనలేదు.

"బావగారు కాఫీ తాగేసి, ఆఫీసులో పనుంది అంటూ వెళ్ళి పోయారు." అంటూ మొదలు పెట్టాడు చలపతి.

"అంత ఆయన్ని కష్టపెట్టే బదులు పద్దు పుస్తకం కాస్త జాగ్రత్తగా దాచచ్చుకదే?" అన్నాను శ్యామలతో శ్యామల చిన్నగా నవ్వింది.

"ఎప్పుడూ ఆయనాదోభీ ఒక్కసారి తారసపడరురా. ఇవాళ నా దురదృష్టం" అంది శ్యామల నవ్వుతూనే.

"నీకు మాత్రం పద్దు లేకపోతే ఏం తెలుస్తుందే?"

"ఎందుకు తెలీదు! ఆయన వో ఆరు జతలు, గుంట వో పది గౌనులు, నాలుగు దుప్పట్లు, మూడు తువ్వాళ్ళు. ఇంతేగా- జ్ఞాపకం ఉండదా?" అంది తేలిగ్గా.

"మరి నీ బట్టలు?"

"ఉతుక్కుంటాను. లాండ్రీకి వెయ్యను"

"ఎంతైనా పద్దు వేసేవుకదా పుస్తకం జాగ్రత్త చెయ్యవలసింది. చూడు ఎంత హైరాణా పడ్డారో బావ గారు" అన్నాను మందలింపుగా.

రెండు నిమిషాలు మౌనంగా వుండి, "అసలు చాకలి పద్దు పుస్తకం అంటూ ఏదీ లేదురా!" అంది శ్యామల.

కంగు తిన్నాను.

"మరి బావగారికి ఆ విషయం......"

......

"అమ్మ బాబోయ్! చెప్పకు, నే వచ్చిన దగ్గర్నించీ ఎన్ని బట్టలు పోయాయో అని బెంగెట్టుకుంటారు" అంది నవ్వుతూ. ఇంకా చలపతి ఏదో చెప్తూనే ఉన్నాడు కాని......

"హౌ క్లెవర్ షి ఈజ్!" అనిపించింది. పైకి మాత్రం అనలేదు- ఎందుకంటే చలపతి కిప్లింగ్ కొటేషన్ చదివి వుంటే!

●

## కాలక్షేపం ఛాయిని కథ

సెకండ్ షో వొదిలి చాలా సేపయింది.

ఆ వేళప్పుడు ఆ దారమ్మట రావటంరామానుజంకు భయం భయంగా వుంది. ఆ రోడ్డు యాక్సిడెంట్లకూ మర్డర్లకూ పేరు పొందింది. కనకనే అక్కడ దొంగల భయం కన్నా దెయ్యాల భయం ఎక్కువంటారు. ఆ భయంతోనే రామానుజంకు గొంతు తడారిపోతోంది. చుట్టూ చూశాడు. సైకిల్ రిక్షాలూ, ఆటోలూ కాదు గదా కనీసం నరపురుగన్నది కనుచూపు మేరలో కని పించటం లేదు!

కనీసం ఒక్క పోలీసువాడైనా కనిపించడేమి? అంటూ కలవరపడిపోయాడు. అంతలో ఒకరు కాదు ఇద్దరు బీట్ కానిస్టేబిళ్ళు మెడకుయమపాశాల్లాచుఫ్లర్లను చుట్టుకొని దున్నపోతుల్లాంటి సైకిళ్ళపై ప్రత్యక్ష మయ్యారు. అమ్మయ్య అనుకొని నిట్టూర్చాడు రామానుజం! పోలీసుల్ని చూస్తే దెయ్యాలు పారిపోతా

## ఆడ పోలీసు

యని అతని నమ్మకం! కాసేపటికి పోలీసులు అతన్ని సమీపించేరు. స్నేహపూర్వకంగా చిరునవ్వు నవ్వేడు రామానుజం! ఆ చిరునవ్వును తిప్పికొట్టేస్తూ కాని స్టేబుల్స్ కళ్ళురిమి చూశారు! కంగారుపడ్డాడు రామానుజం! ఎక్కణ్ణుంచి వొస్తున్నావని ఎగాదిగా చూస్తూ వెధవ ప్రశ్నల్ని వేశారు పోలీసులు. అలో లక్ష్మణా! అని దిగాలుపడ్డాడు రామానుజం!

'సినిమానుంచి వస్తున్నాను!' ధైర్యంగా చెప్పాడు.

'ఏ సినిమా?'

'రక్త సంబంధం'

'ఎవడు హీరో!'

'అన్నగారు!'

'ఆహా! అలాగా? అయితే టికెట్ చూపించు తమ్ముడూ!' విసురుగా జేబుల్లోకి చేతులు పోనిచ్చాడు రామానుజం. అరటిక్కెట్ అడ్రస్ దొరకలేదు! అప్పుడు గుర్తొచ్చింది దోవలో దాన్ని చించి పారవేసిన సంగతి. నసుగుతూ ఆ మాట చెప్పాడు. 'ఎందుకు చింపివేసావ్' ఎందుకు చంపావని కోర్టులో హంతకుణ్ణి జడ్జీగారు అడిగినట్లు అడిగారు పోలీసులు. ఏం చెప్పాలో అర్థం కాలేదు రామానుజంకి! చివరికి ఉన్నమాటే అన్నాడు. 'మా యింట్లో ఆడపోలీసు వుంది. జేబులో అరటికెట్ వుంటే నేను సినిమా చూసినట్టు పసిగట్టి, నా పని పట్టేస్తుంది సార్!' 'ఆడ పోలీసంటే...?' కాని స్టేబుల్స్ కళ్ళెగురవేశారు. 'అదే... మా ఆవిడ సార్!' రామానుజం గర్వంగా చెప్పాడు. ఆ మాటకు పోలీసులు పగలబడి నవ్వేరు!!

—తిరుమూరు సుధాకర్‌రెడ్డి